వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, జనవరి 28, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు..



వాషింగ్టన్ : పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఏ క్షణమైనా ఇరాన్‌పై అమెరికా దాడికి దిగవచ్చునని భావిస్తున్నారు. రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో అణు సామర్థ్యం కల యూఎస్ యుద్ధ విమాన వాహక నౌక అబ్రహం లింకన్ (సీవీఎన్-72) పశ్చిమాసియాలోని యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రాంతంలోకి అడుగుపెట్టడం ఈ వాదనకు బలం చేకూరుస్తున్నది. దీంతో ఇరాన్‌పై నేరుగా వైమానిక దాడికి అమెరికా రంగం సిద్ధం చేసినట్టయ్యింది. పైగా లింకన్ ఏమీ ఒంటరిగా రంగంలోకి దిగలేదు.


# తెలంగాణలో మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా.

## రేపటి నుంచి ఈనెల 30 వరకు మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు

- తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- 52లక్షల 43 వేల మంది ఓటర్లు.
- అందరూ ఓటు హక్కును వినియోగించుకోండి :రాణి కుముదిని
- తెలంగాణలో మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా..

హైదరాబాద్, జనవరి 28: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్?ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, జనవరి 28వ తేదీ (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

(మిగతా 2వ పేజీలో)






## మేడారం మహా జాతరకు సర్వం సిద్ధం

- నేటి నుంచి నాలుగు రోజుల వన జాతర
- సారలమ్మ రాకతో ప్రారంభం
- సమ్మక్క గద్దెపై కొలువుతో మహాజాతర శిఖరం
- దేశం నలుమూలల నుంచి భక్తుల పోటెత్తు
- వారాంతాల్లో లక్షలాది రద్దీ
- రూ.251 కోట్లతో విస్తృత ఏర్పాట్లు
- 42 వేల మంది సిబ్బందితో నిర్వహణ
- 8 జోన్లు, 42 సెక్టర్లు - భద్రత, రవాణా, కమ్యూనికేషన్ పకడ్బందీ
- తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం సిద్ధం
- 4 వేల బస్సులు సిద్ధం చేసిన ఆర్టీసీ

## 93% వస్తువులపై సుంకాలు ఎత్తివేత

- భారత్, ఈయూ నడుమ ప్రపంచ చరిత్రలోనే భారీ వాణిజ్య ఒప్పందం
- ఈయూ నేతలతో ఫలించిన మోదీ చర్చలు
- ఆర్నెల్లలో సంతకాలు, ఏడాదిలోపు అమల్లోకి
- ట్రంప్ టారిఫ్‌లకు సరైన సమాధానం: విశ్లేషకులు

2లో



## పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు

- రాష్ట్ర అభివృద్ధికి కనీసం 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని సూచన
- పార్టీ నేతలు అలక వీడి, ఐక్యంగా పనిచేయాలని పిలుపు
- శిక్షణ తరగతుల్లో నిత్య విద్యార్థిలా వెనుక కూర్చుని పాఠాలు విన్న లోకేశ్
- యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో వేడుకలు

# ఎక్స్‌టెన్షన్లు, పోస్టింగులు, ఫోన్ ట్యాపింగ్

- 2 కీలక కోణాల్లో సంతోష్‌కుమార్‌ను విచారించిన సిట్
- రాత్రి దాకా కొనసాగిన ప్రశ్నోత్తరాలు
- ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల నియామకాలపై ఆరా
- ఎన్నికల వేళ ఫోన్ నంబర్ల ఎంపికపై అనుమానాలు
- అవసరమైతే మళ్లీ పిలుస్తామన్న సిట్
- త్వరలో కవితకు నోటీసులిచ్చే అవకాశం

హైదరాబాద్, జనవరి 28: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మంగళవారం బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను సుదీర్ఘంగా విచారించింది. మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లోని సిట్ కార్యాలయానికి హాజరైన ఆయన రాత్రి 10.50 గంటల వరకు అక్కడే ఉన్నారు. ఈ విచారణ ప్రధానంగా రెండు కీలక కోణాల్లో సాగినట్లు సమాచారం.

**ఎక్స్‌టెన్షన్లు, పోస్టింగులపై అనుమానాలు**

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, మరో కీలక నిందితుడు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు సుదీర్ఘకాలం ఆయా విభాగాల్లో పనిచేశారు. పదవీ విరమణ అనంతరం కూడా ఎక్స్‌టెన్షన్ల ద్వారా విధుల్లో కొనసాగిన విషయం తెలిసిందే. వీరి ఎక్స్‌టెన్షన్లు,

(మిగతా 2వ పేజీలో)





# ఉద్యమకారులను కేసీఆర్‌కు దూరం చేసిన వ్యక్తి సంతోష్‌రావు: కవిత

**'నేను చెప్పే దెయ్యాల్లో మొదటిది సంతోష్‌రావే'**

**సంతోష్‌ను సిట్ పిలవడం సరైన నిర్ణయమేనన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు**

**కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్య**

**ఎక్సైజ్, అటవీ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలని డిమాండ్**

హైదరాబాద్, జనవరి 27: తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దూరం చేసిన ప్రధాన వ్యక్తి సంతోష్‌రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. "నేను చెప్పే దెయ్యాల్లో మొదటి దెయ్యం అతడే" అని వ్యాఖ్యానించారు. పోలీసులు నిజాయతీగా పని చేస్తే సంతోష్‌రావుకు తప్పకుండా శిక్ష పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంతోష్‌రావును సిట్ విచారణకు పిలవడాన్ని స్వాగతిస్తున్నట్లు కవిత తెలిపారు. అయితే, ఆయనకు నిజంగా శిక్ష పడుతుందా అన్న సందేహం తనకు ఉందని అన్నారు. "రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పోలీసులు పనిచేస్తే ఆ దుర్మార్గుడికి తప్పకుండా శిక్ష పడుతుంది" అని చెప్పారు. కేటీఆర్, హరీశ్‌రావు సంతోష్‌రావుకు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. గద్దర్ వంటి ఉద్యమ నేతలు గంటల కొద్దీ గేట్ల బయట వేచి ఉండే పరిస్థితికి, ఈటల రాజేందర్ వంటి నాయకులు పార్టీ నుంచి బయటకు రావడానికి కూడా సంతోష్‌రావే కారణమని కవిత ఆరోపించారు. "గుంపు మేస్త్రికి

(మిగతా 2వ పేజీలో)



## దేశాన్ని రాజుల యుగంలోకి నెట్టే ప్రయత్నమా?

- పేదల జీవనాధారమే లక్ష్యమా?
- అధికార వికేంద్రీకరణకు తూట్లు?
- వలసలు--పేదరికం పెరుగుతాయా?
- MGNREGA రక్షణే ప్రజాస్వామ్య రక్షణ అని కాంగ్రెస్ స్పష్టం.

2లో



## రూ.7 కోట్ల ప్రశ్న... సోలార్ స్కాంనా?

- మెగావాట్‌కు రూ.7 కోట్లు... ఇది స్కాం కాదా?
- సింగరేణిలో అవినీతి బయటపడితే పాలకుల్లో వణుకు?
- పేలుడు పదార్థాలపై 30% ధరలు ఎందుకు పెంచారు?.
- ప్రశ్నించిన డైరెక్టర్లపై చర్యలు -- కాంట్రాక్టర్లకు లాభాలా?
- ప్రజాధనమే దోచుకుంటున్నారని గవర్నర్?కు ఫిర్యాదు

2లో

వాయిస్ టుడే

బుధవారం, జనవరి 28, 2026

# తెలంగాణలో మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)



కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు.

**ముఖ్యమైన తేదీలు ఇవే:**

నామినేషన్ల ప్రారంభం: 28.01.2026 (ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 వరకు).

నామినేషన్ల ముగింపు: 30.01.2026 (సాయంత్రం 5:00 గంటల వరకు).

పోలింగ్ తేదీ: 11.02.2026 (ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు).

ఓట్ల లెక్కింపు: 13.02.2026 (ఉదయం 8:00 గంటల నుంచి).

ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తారు.

## పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. పార్టీ అనేది సొంతిల్లు వంటిదని, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిదని అభివర్ణించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన పార్లమెంట్ కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్?షాప్?ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యాలయానికి తగిన సమయం కేటాయించాలని లోకేశ్ సూచించారు. “పార్టీ మన సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది. చంద్రబాబు గారికి ఎంత పని ఒత్తిడి ఉన్నా వారానికి ఒకసారి పార్టీ ఆఫీసుకు వచ్చి కార్యకర్తలను కలుస్తున్నారు, శిక్షణ కార్యక్రమాలకు హాజరవుతున్నారు” అని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉందని, కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. కేంద్ర సహకారంతోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగామని, అమరావతి, పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు చిన్న చిన్న అలకలు వీడి ఐక్యంగా పనిచేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. “ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారు. ఇప్పుడు అలకల వల్ల మనమే నష్టపోతాం. ఏదైనా సమస్య ఉంటే పార్టీలోనే పోరాడాలి” అని హితవు పలికారు. కనీసం 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగితేనే రాష్ట్రాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసుకోగలమని పవన్ కల్యాణ్ కూడా చెప్పారని గుర్తుచేశారు. కూటమిలో చిన్న చిన్న సమస్యలు సహజమని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగాలన్నారు.

## దేశాన్ని రాజుల యుగంలోకి నెట్టే ప్రయత్నమా?

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశాన్ని ప్రజాస్వామ్య మార్గం నుంచి తప్పించి మళ్లీ పాతకాలపు రాజుల యుగం వైపు నడిపిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA)ను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తున్న తీరే ఇందుకు స్పష్టమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంక్షేమ పథకాన్ని బలహీనపరచడం మాత్రమే కాదని, కోట్లాది పేదల జీవనాధారంపై నేరుగా జరుగుతున్న దాడి అని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాయడం, గ్రామ పంచాయతీల అధికారాలను కుదించడం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని హరించడం ద్వారా అధికారాన్ని కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. MGNREGA చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామీణ భారతదేశంలో ఆర్థిక, సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. కనీసం 100 రోజుల పని హామీతో పాటు గౌరవప్రదమైన వేతనం లభించడం వల్ల పేద కుటుంబాలు ఆకలి నుంచి బయటపడగలిగాయని, వలసలు తగ్గాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఊపొచ్చిందని ఆయన తెలిపారు.

# ఉద్యమకారులను కేసీఆర్‌కు దూరం చేసిన వ్యక్తి సంతోష్‌రావు: కవిత

ప్రధాన గూఢచారి సంతోష్‌రావే. కేసీఆర్ ఫాంహౌస్‌లో సగం ఇడ్లీ తిన్నారా? పూర్తిగా తిన్నారా? అన్న సమాచారాన్ని కూడా గుంపు మేస్త్రికి చేరవేసే వ్యక్తి ఆయనే” అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు సంబంధించిన అంతర్గత సమాచారాన్ని కూడా ప్రత్యర్థులకు చేరవేయడంలో సంతోష్‌రావు కీలక పాత్ర పోషించాడని కవిత ఆరోపించారు. ఉద్యమకారులను కేసీఆర్‌కు దూరం చేసిన పాపం ఆయనకు తప్పకుండా తగులుతుందని అన్నారు. ఇదిలా ఉండగా, నిజామాబాద్‌లో గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను కవిత మంగళవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**ఎక్సైజ్, అటవీ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలి**

ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను హత్యకు ప్రయత్నించే స్థాయికి గంజాయి ముఠాలు తెగబడుతున్నాయంటే ప్రభుత్వానికి ఉన్న భయమేలేదని స్పష్టమవుతోందని కవిత అన్నారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మారుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకావడం లేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి, డ్రగ్స్ లభిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని డ్రగ్స్, గంజాయి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎక్సైజ్, అటవీ సిబ్బందికి ఆయుధాలు అందించాలని డిమాండ్ చేశారు.

# మేడారం మహా జాతరకు సర్వం సిద్ధం

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, ఆదివాసీ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం మహా జాతర నేటి నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు కొనసాగే ఈ వన జాతరకు దేశం నలుమూలల నుంచి లక్షలాది భక్తులు తరలివస్తుండటంతో మేడారం ప్రాంతం జన జాతరను తలపిస్తోంది. బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల వన ప్రవేశంతో మహాజాతరకు అధికారికంగా శ్రీకారం చుట్టనుండగా, మరుసటి రోజు సమ్మక్క తల్లి గద్దెపై కొలువుదీరనుంది. దీంతో వన దేవతల సన్నిధిలో ఆధ్యాత్మిక ఉత్సవం పరాకాష్టకు చేరనుంది. ఇప్పటికే నెల రోజుల ముందే భక్తుల రాక మొదలై, పల్లె--పట్నం తేడా లేకుండా వాహనాలు మేడారం వైపు వరుసలు కడుతున్నాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్?, ఛత్తీస్?గఢ్?, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వన దేవతల చెంతకు చేరుకుంటున్నారు. వారాంతాల్లో రోజుకు 8 నుంచి 10 లక్షల మంది వరకు భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించుకుంటుండగా, జంపన్నవాగులో పవిత్ర స్నానాలు ఆచరించి నిలువెత్తు బంగారాన్ని సమర్పించడం భక్తుల ప్రధాన ఆచారంగా కొనసాగుతోంది. తల్లులు గద్దెలపై కొలువుదీరే వేళ ఊళ్లకు ఊళ్లే మేడారానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో రద్దీ మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మేడారం మహా జాతరను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఆలయ అభివృద్ధి, జాతర నిర్వహణ కోసం రూ.251 కోట్లను వ్యయం చేసింది. మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది జాతర విధుల్లో పాల్గొననుండగా, మరో 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా సేవలందించనున్నారు. భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్?కు జిల్లా స్థాయి అధికారి ఇన్?చార్జ్?గా, ఒక్కో సెక్టార్?కు మండల స్థాయి అధికారి బాధ్యతలు నిర్వర్తించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, నార్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. మొబైల్ నెట్?వర్క్?కు ఎలాంటి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు 33 మొబైల్ టవర్లు, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. వాహనాల రద్దీని తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు. భక్తులకు తాగునీటి సమస్య తలెత్తకుండా 5,482 తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయగా, జంపన్నవాగులో స్నానాల కోసం 119 డ్రెస్సింగ్ రూములు సిద్ధం చేసి నీటి పరిశుభ్రత కోసం నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు. జాతరలో అత్యంత కీలకమైన పారిశుద్ధ్య నిర్వహణ కోసం 285 బ్లాకుల్లో 5,700 టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో పాటు మొబైల్ టాయిలెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ పనుల కోసం 5 వేల మంది సిబ్బంది, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషన్లు, 12 జేసీబీలు, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దించారు.



విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా టీజీఎన్పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్?ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి 350 మంది సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. మహా జాతర సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ 4 వేల బస్సులను నడుపుతుండగా, భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 5 వేల మంది ఆరోగ్య సిబ్బందిని నియమించింది. విస్తృత ఏర్పాట్లు, పకడ్బందీ భద్రతా చర్యలతో ఈ ఏడాది మేడారం మహా జాతర భక్తుల సహకారంతో సురక్షితంగా, శాంతియుతంగా, ఘనంగా సాగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎక్స్‌టెన్షన్లు, పోస్టింగులు, ఫోన్ ట్యాపింగ్

అలాగే ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్‌ల్లో పనిచేసిన మరికొందరు అధికారుల పోస్టింగుల వెనుక సంతోష్‌కుమార్ పాత్ర ఉందన్న అనుమానంతో సిట్ ప్రశ్నించినట్లు తెలిసింది.

**ప్రతిపాదనలు ఎవరు సిద్ధం చేశారు?**

అధికారుల నియామకాలకు సంబంధించి ప్రతిపాదనలు ఎవరి సూచనలతో రూపొందించారన్న అంశంపై సిట్ ఆరా తీసింది. పోలీసు శాఖతో పాటు హోంశాఖ కార్యదర్శి ఆమోదం పొందేలా ఎవరు చొరవ తీసుకున్నారన్న విషయాలపై ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. అయితే ఈ అంశాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని సంతోష్‌కుమార్ స్పష్టం చేసినట్లు తెలిసింది.

**ఫోన్ ట్యాపింగ్ కోణంలో విచారణ**

మరోవైపు 2023 శాసనసభ ఎన్నికల సమయంలో కొన్ని ఫోన్ నంబర్లను ఎంపిక చేసి ట్యాప్ చేయించారన్న కోణంలో కూడా సిట్ విచారణ చేపట్టింది. సంతోష్‌కుమార్ ఎంపిక చేసిన నంబర్లపై నిఘా ఉంచినట్లు అనుమానిస్తూ ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ఈ అంశంపై సమగ్ర వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు తెలిసింది.

**మళ్లీ విచారణకు రావాల్సి ఉండొచ్చు**

విచారణ ముగిసిన అనంతరం అవసరమైతే మరోసారి హాజరుకావాల్సి ఉంటుందని సిట్ అధికారులు సంతోష్‌కుమార్‌కు స్పష్టం చేసినట్లు సమాచారం. దర్యాప్తులో కొత్త అంశాలు వెలుగులోకి వస్తే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు సూచించినట్లు తెలిసింది.

**త్వరలో కవితకు నోటీసులు?**

ఇదిలా ఉండగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితకు కూడా త్వరలో సిట్ నోటీసులు జారీ చేసే అవకాశమున్నట్లు సమాచారం. తనతో పాటు తన భర్త, కీలక అనుచరుల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఆమె గతంలో పలుమార్లు ఆరోపణలు చేసిన నేపథ్యంలో, ఈ అంశంపై ఆమెను విచారించాలని సిట్ భావిస్తున్నట్లు తెలిసింది. సిట్ కార్యాలయానికి హాజరవుతున్న నేపథ్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండేషన్ తరఫున పోలీసు అధికారులు, పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వారికి మొక్కలు పంపిణీ చేయాలని సంతోష్‌కుమార్ భావించారు. ఈ క్రమంలో కార్యకర్తలు ఆటోలో పూల మొక్కలు తీసుకొచ్చారు. పోలీస్‌స్టేషన్‌కు కొద్ది దూరంలో మొక్కలు పంచేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆటోను సీజ్ చేసినట్లు సమాచారం.



## రూ.7 కోట్ల ప్రశ్న... సోలార్ స్కాంనా?

తెలంగాణలో సోలార్ పవర్ ప్రాజెక్టుల పేరుతో భారీ అవినీతి జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. భారతదేశం మొత్తం మీద ఎక్కడైనా ఒక మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం రెండున్నర నుంచి మూడు కోట్ల రూపాయల లోపే పూర్తవుతుంటే, ఒక్క తెలంగాణలోనే సింగరేణి కాలరీస్ పిలిచిన సోలార్ టెండర్లలో మెగావాట్?కు రూ.7 కోట్లు ఖర్చవుతున్నాయని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అమలులో ఉన్న మార్కెట్ రేట్లకు ఇది పూర్తిగా విరుద్ధమని, మరి ఒక్క తెలంగాణలోనే ఈ భారీ వ్యయం ఎందుకు అవుతోందని నిలదీశారు. ఇది స్పష్టమైన సోలార్ పవర్ స్కాం కాదా అని ప్రశ్నించినా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాలేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి బయటకు రావడంతో పాలకులలో వణుకు మొదలైందని కేటీఆర్ ఆరోపించారు. బొగ్గు గనుల కేటాయింపుల్లో అవకతవకలపై ఇప్పటికే బీఆర్ఎస్ పోరాటం చేస్తుండగా, తాజాగా సోలార్ పవర్ స్కాం అంశాన్ని కూడా ప్రజల ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. ఈ వ్యవహారంపై కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి సవివరమైన ఫిర్యాదు అందజేశారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న అవకతవకలు, ప్రజాధనం దుర్వినియోగం, కాంట్రాక్టర్లకు అక్రమంగా లాభాలు చేకూరుస్తున్న అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన కేటీఆర్, సింగరేణి పిలిచిన సోలార్ టెండర్లలో ధరలు ఎందుకు మూడు రెట్లు పెరిగాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఒకే టెక్నాలజీ, ఒకే సామర్థ్యంతో సోలార్ ప్లాంట్లు నిర్మించేటప్పుడు ఖర్చు తక్కువగా ఉంటే, తెలంగాణలో మాత్రం అంత అధికంగా ఎలా అవుతుందో చెప్పాలని ప్రశ్నించారు. ఈ అంశాన్ని అడిగినప్పుడల్లా పాలకులు మౌనం పాటిస్తున్నారని, ఇది ప్రభుత్వానికి ఈ స్కాంలో ఉన్న పాత్రను స్పష్టంగా చూపిస్తోందని కేటీఆర్ విమర్శించారు.

# 93% వస్తువులపై సుంకాలు ఎత్తివేత

న్యూఢిల్లీ: అంతర్జాతీయ వాణిజ్య చరిత్రలో నూతన శకానికి తెర లేచింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) నడుమ చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు ఖరారైంది. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లెయన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం జరిపిన శిఖరాగ్ర చర్చల్లో ఈ చిరస్మరణీయ ఘట్టం ఆవిష్కృతమైంది. పరిమాణంతో పాటు ప్రాధాన్యతపరంగా కూడా అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలన్నింటికీ ఈ ఎఫ్‌టీయూ తల్లి వంటిదని(మదర్? ఆఫ్ ఆల్ డీల్స్) పరిశీలకులు అభివర్ణిస్తున్నారు! ఇది అమల్లోకి వస్తే ఇరు పక్షాల నడుమ వార్షిక సుంకాలు ఏకంగా 400 కోట్ల యూరోల మేరకు తగ్గనున్నాయి. ఐయూరప్? కార్లు, వైద్య పరికరాలు, వైన్ తదితరాలపై టారిఫ్‌లు దిగొస్తాయి. మొత్తంగా అక్కడి దేశాల దిగుమతులన్నింటిపైనా సుంకాలు భారీగా తగ్గుతాయి. యంత్ర పరికరాలు,



రసాయనాలు, ఫార్మా ఉత్పత్తులపై ప్రస్తుతమున్న భారీ టారిఫ్?లు దాదాపుగా కనుమరుగవుతాయి. బదులుగా ఆ ఖండానికి భారత ఎగుమతుల్లో చాలావాటిపై సుంకాలు వచ్చే ఏడేళ్ల వ్యవధిలో 90 నుంచి 100 శాతం దాకా తగ్గనున్నాయి! ఈ తగ్గింపు వస్తూత్పత్తులతో పాటు సేవలకు కూడా వర్తించనుంది!! మొత్తమ్మీద 93 శాతం వస్తువులపై సుంకాల ఎత్తివేతకు ఇరు పక్షాలూ అంగీకరించాయి. ఈ ఒప్పందం కోసం ఇరు పక్షాల నడుమ 18 ఏళ్లకు పైగా చర్చోపచర్చలు కొనసాగుతుండటం విశేషం. అయితే ఎఫ్‌టీఏపై లాంఛనంగా సంతకాలు జరిగేందుకు కనీసం మరో ఆర్నెల్లు, అది అమల్లోకి రావడానికి ఏడాదికి పైగా సమయం పట్టనుంది. ఒప్పందానికి సంబంధించిన న్యాయపరమైన, ఇతరత్రా అంశాలపై ఇరువైపులా పూర్తిస్థాయి అధ్యయనం తదితరాలు జరగాల్సి ఉండటమే ఇందుకు కారణం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్? కొంతకాలంగా ప్రపంచ దేశాలపై టారిఫ్‌లను ఆయుధంగా ప్రయోగిస్తూ హడలెత్తిస్తుండటం తెలిసిందే. ఆ వాణిజ్య బెదిరింపులకు భారత్, ఈయూ ఒప్పందాన్ని దీటైన సమాధానంగా పరిగణిస్తున్నారు. ఎఫ్‌టీఏకు తోడుగా ద్వైపాక్షిక వాణిజ్యానికి ఊపునిచ్చే దిశగా మరో 12 ఒప్పందాలు కూడా శిఖరాగ్ర భేటీ సందర్భంగా ఖరారయ్యాయి. వాటితో పాటు మరో రెండు కీలక ద్వైపాక్షిక ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. వాటిలో ఒకటి రక్షణ--భద్రతకు సంబంధించినది కాగా మరొకటి భారత్ నుంచి ప్రతిభావంతులను యూరప్‌లో మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు తదితరాలు కల్పించేందుకు వీలు కల్పించేది.

# మాకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి!

## చట్టసభల్లో అవకాశం ఇవ్వండి

## దామ రోజు వీరాచారి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 27: తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము, అదే విధంగా మాకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏండ్లు కావొస్తున్నా ఇంత వరకు పూర్తి చేయలేదు, ఐన సరే మీ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో మద్దతు తేలీయజేస్తున్నాము. కాంగ్రెస్ మానిఫెస్టో లో పోందుపరిచిన విధంగా ప్లాట్లు మరియు ఆర్థిక సహాయం అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో 20 పర్సంట్ కోటా మరియు చట్ట సభలలో అవకాశం ప్రత్యేక సంక్షేమ బోర్డు ప్రతి ఒక్క ఉద్యమకారుడికి ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశం కార్పోరేషన్ చైర్మన్లుగా నియమించాలి.అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేక నిధులు అమర వీర కుటుంబాలకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి విగ్నప్తి చేసుకుంటున్నాము అని తెలిపారు.

# బోడుప్పల్ వక్ఫ్ భూముల సమస్య పరిష్కారానికి బీజేపీ భరోసా!

**CCLA కమిషనర్‌తో మాట్లాడి రిజిస్ట్రేషన్ల అడ్డంకులు తొలగిస్తాం: రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు**



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 27 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న వక్ఫ్ బోర్డ్ భూముల సమస్య పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. మంగళవారం 'రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ పోరాట సమితి' ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ని కలిసి తమ గోడును వెలిబుచ్చుకున్నారు. పోరాట సమితి ప్రతినిధులు ప్రమోద్ కుమార్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, దత్తాత్రేయ శాస్త్రి, విజయ్ కూరపాటి, మహేష్ దూబే బృందం రామచందర్ ని కలిసి, భూముల రిజిస్ట్రేషన్ల నిలిపివేత వల్ల వేలాది కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సవివరంగా వివరించారు. దీనిపై తక్షణమే స్పందించిన రామచందర్ గారు, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ సమస్యపై త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారిని కోరారు. **CCLA కమిషనర్‌తో భేటీకి హామీ:** ఈ వివాదంపై తనకు ఇప్పటికే పూర్తి అవగాహన ఉందని రామచందర్ గారు పేర్కొన్నారు. త్వరలోనే జజూూా కమిషనర్ లోకేష్ తో స్వయంగా మాట్లాడి, ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఎదురవుతున్న సాంకేతిక, న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు చొరవ చూపుతానని బాధితులకు భరోసా కల్పించారు. **న్యాయపోరాటానికి సిద్ధం:** ఒకవేళ అధికారులు లేదా ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాకపోతే, బాధితుల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేయడానికి కూడా తాము సిద్ధమని రామచందర్ ప్రకటించారు. తమ పార్టీ లీగల్ టీమ్‌తో చర్చించి, అవసరమైతే కోర్టు ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. సమస్య కొలిక్కి వచ్చే వరకు తమ పోరాటం ఆగదని, నిరంతరం అధికారులను సంప్రదిస్తూనే ఉంటామని రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ పోరాట సమితి సభ్యులు ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.



# ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

## బ్రహ్మోత్సములలో పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 27 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి లోని విష్ణుపురి కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు 25 జనవరి నుండి 27 జనవరి 2026 వరకు భక్తుల భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ బ్రహ్మోత్సవాల్లో విష్ణుపురి కాలనీతో పాటు లేక్ వ్యూ కాలనీ, హ్యాపీ హోమ్స్, ఆర్టీసీ కాలనీ, సాయి ఐశ్వర్య కాలనీ, సత్యనారాయణపురం కాలనీ, సాయి ప్రియ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, ప్రత్యేకంగా పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2007 సంవత్సరం నుండి భక్తుల సహకారంతో నిరంతరంగా జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతి యేటా అన్నదానం నిర్వహిస్తున్న కృష్ణ మూర్తి కి కృతజ్ఞతలు తెలుపిన తుంగతుర్తి రవి, అలాగే ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా ఈ బ్రహ్మోత్సవాలు నిలుస్తున్నాయని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణలో రామ్ గోపాల్ రావు, అమర్,యాదగిరి, రవి, బి.బాబురావు,నాగేశ్వర్ రావు, దాసు, శ్రీశైలం,సతీష్, రమేష్,సాయిరెడ్డి, అనిల్ మరియు యువకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# శ్రీ గట్టు మైసమ్మ తల్లి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక

## నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన తోటకూర వజ్రెష్ యాదవ్

**- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 27 : గ్రేటర్ హైదరాబాద్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని శ్రీ గట్టు మైసమ్మ దేవస్థానానికి నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా డైరెక్టర్లుగా బొక్క జంగారెడ్డి, దేవేందర్ ముదిరాజ్, పుట్ల చెరువు నాగరాజ్, కదు పుల్ల హేమలత ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, ముఖ్యఅతిధిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్?టీఓ మెంబర్ భీమిడి జయపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్, గడ్డన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచందర్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పలువురు ఆకాంక్షించారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు తగదు

## - సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పటాన్?చెరు మండలం కర్ధనూర్ గ్రామానికి తరలించాలన్న ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, హౌసింగ్ అండ్ ఐటీ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లేఖ రాశారు. జిల్లా కేంద్రంగా ఉన్న సంగారెడ్డిలోనే అన్ని జిల్లా స్థాయి కార్యాలయాలు కొనసాగాలన్నది పరిపాలనా నిబంధనల ప్రకారం స్పష్టంగా పేర్కొనబడిందని ఆయన లేఖలో గుర్తు చేశారు. సబ్? రిజిస్ట్రార్ కార్యాలయం సంగారెడ్డిలో ఉండటం వల్ల ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంటోందని, దానిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే వృద్ధులు, మహిళలు, రైతులు, దినసరి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయం తరలింపుతో ప్రయాణ దూరం పెరిగి అదనపు ఖర్చులు, సమయ నష్టం తప్పవని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందని, ప్రభుత్వ సేవలు సకాలంలో అందడంలో ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సబ్? రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంగారెడ్డి నుంచే కొనసాగించేలా ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ లేఖ ప్రతిని సంగారెడ్డి జిల్లా కలెక్టర్?కు కూడా పంపినట్లు ఆయన తెలిపారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తరలిస్తే ఊరుకునేది లేదు

**– రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవు**

**– సూచన మాత్రమే కా కుండా ఇది హెచ్చరికగా భావించాలి**

**– అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం**

**– టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, సంగారెడ్డి సబ్? రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నాలు చేస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవు పలికారు. సంగారెడ్డి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని 'ఇంటి గ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పటాన్‌చెరు నియోజకవర్గంలోని కర్ధనూర్?కు తరలించాలన్న అధికారుల నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంగా ఉన్న సంగారెడ్డిలోనే ఈ కార్యాలయాలు కొనసాగాల్సిందేనని స్పష్టం చేశారు. కావాలంటే పటాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పటాన్‌చెరు పరిధిలోనే ఏర్పాటు చేయాలని సూచించారు. కానీ సంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం లేదా సంగారెడ్డి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించరాదని తేల్చిచెప్పారు. ఈ అంశంపై జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచనలు చేయవద్దని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు స్పష్టంగా చేశారు. ఇది సూచన మాత్రమే కాకుండా హెచ్చరికగా భావించాలని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యం, జిల్లా కేంద్ర హోదా, పరిపాలనా నిబంధనలను పక్కనపెట్టి తీసుకునే ఏ నిర్ణయాన్నైనా సహించబోమని, అవసరమైతే ప్రజా ఉద్యమానికి సిద్ధమని వారు హెచ్చరించారు.


# తమ సొంత నిధులతో నిర్మించుకున్న ఆకాష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనమును ప్రారంభించిన జి ఎచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



ఎల్బీనగర్ జనవరి 27 (వాయిస్ టుడేల) : మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని ఆకాష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు తమ సొంత డబ్బులతో కాలనీవాసులందరూ ఒకటై నిర్మించుకున్న సంక్షేమ సంఘం భవనమును జి ఎచ్ ఎం సీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్తానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి రిబ్బన్ కట్ చేసి ఆయన చేతుల మంగళవారం మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ముందుగా కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు అందరూ ఒక తాటిపై ఉండి తమ కాలనీలో ఉన్న ప్రతి ఇంటికి చందా రూపంలో డబ్బులు సమకూర్చుకొని, కాలనీ పార్క్ స్థలం కబ్జాకు గురవుతుందని, ఆ స్థలాన్ని మనం ఎలా అయినా కాపాడుకోవాలని సంకల్పంతో అందరూ ఒక్కటిగా ఉండి సంక్షేమ భవనాన్ని నిర్మించుకోవడం చాలా సంతోషకరమని ముందుగా మీ అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మరో రెండు వారాల్లో మీ కాలనీ పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేయిస్తానని. అదేవిధంగా వివిధ కాలనీ నుండి సి ఎస్ ఆర్ కాలనీ,నంది హిల్స్,వరద నగర్, గ్రీన్ సిటీ, చండీస్వరి కాలనీ నుండి ఆకాష్ నగర్ కాలనీకి కనెక్టివిటీ రోడ్లను మరో వారం రోజుల్లో నిర్మించుకొని పూర్తి చేసుకోబోతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి,కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. లక్ష్మారెడ్డి, జి.మహేష్, బి.లింగారెడ్డి, బాలాజీ నాయక్,కుమార స్వామి, ఈశ్వరయ్య, ఆంజనేయులు, ఉదయ్,కృష్ణ,హనుమ మూర్తి,బిక్షపతి, జూనియర్ ఉదయ్,రామాంజనేయులు, కే వి ఎన్ రెడ్డి కాలనీ అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి, చండేశ్వరి కాలనీ ప్రెసిడెంట్ దామోదర్,కే కే ఎల్ గౌడ్ మరయు బీజేపీ నాయకులు కొండల్ రెడ్డి,కడారి యాదగిరి, శ్యాంసుందర్ రెడ్డి, నక్క రాజేష్ గౌడ్,శ్రీధర్ గౌడ్,సాయిరాం గౌడ్, రంగారెడ్డి, రమేష్ చారి,మోహన్ రెడ్డి,ఎల్లారెడ్డి, బాలాజీ నాయుడు, చిన్న యాదవ్, షౌకత్ అలీ, రోహిత్ రెడ్డి, సాయి యాదవ్,యాదగిరి గౌడ్,నవీన్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 27: నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గల మాంటెస్సోరి, ప్రీ -ప్రైమరీ, నర్సరీ టీచర్, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ స్కిల్ కోర్సులలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. శిక్షణ కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కోర్సులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాల్లోని ఇంటర్ పాస్, డిగ్రీ, పీజీ విద్యార్థినిలు, మహిళలు ఎవరైనా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారులు ఉపాధి అవకాశాలు గల స్కిల్ డెవలప్మెంట్ ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సు, మాంటెస్సోరి టీచర్ ట్రైనింగ్ కోర్సు, నర్సరీ టీచర్ ట్రైనింగ్ మరియు కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ కోర్సులలో ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది,




తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సంస్థచే సర్టిఫికేట్?ను అందజేస్తారు.

శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్తులకు మాంటెస్సోరి, ప్రీ-ప్రైమరీ, నర్సరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రైవేట్ ప్రీ-స్కూల్స్, ప్లే స్కూల్స్, ఇంటర్నేషనల్ ప్రీ-స్కూల్స్ లలో మాంటెస్సోరి , ప్రీ-ప్రైమరీ నర్సరీ టీచర్లు గా ఉపాధి అవకాశాలు కలవు. కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్తులకు ప్రైవేట్ స్కూల్స్ లలో కంప్యూటర్ టీచర్లు గా ఉపాధి అవకాశాలు కలవు. భారతదేశంలో ప్రీ-స్కూల్ ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది, ఎందుకంటే ప్రీ-స్కూల్ విద్యలో పెరుగుతున్న పెట్టుబడి మరియు ఆవిష్కరణల కారణంగా, 2030 నాటికి 2 మిలియన్ల ప్రీ-స్కూల్ ఉద్యోగాలు అంచనా వేయబడ్డాయి. నాణ్యమైన విద్య, సాంకేతిక ఏకీకరణ మరియు ఫ్రాంచైజ్ నమూనాలు ఈ వృద్ధికి కీలకమైనవి, ముఖ్యంగా ప్రధాన నగరాలు, జిల్లాలు మరియు ప్రధాన పట్టణాలలో కూడా మహిళలకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయిఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.inలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050.

## ఆలేటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకులలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



కుత్బుల్లాపూర్ జనవరి 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 276 డివిజన్ ప్రగతి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకులలో పాల్గొని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ యాదవ్ మిత్ర బృందం పాల్గొన్నారు.



## మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం నాయకులు, ప్రజలు

కుత్బుల్లాపూర్ జనవరి 27( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించారు అనంతరం వారు శాలువాతో సన్మానించారు. అదేవిధంగా వివిధ సమస్యలపై సమస్యలను తెలపడానికి వివిధ కాలనీ వాసులు తమ సమస్యలను మాజీ శాసనసభ్యులు తూను శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట పారిశుద్ధ్యంపై మెరుపు తనిఖీ.. ప్రజా ఇబ్బందులపై స్పందించిన ఐఏఎస్ సృజన



కూకట్ పల్లి; జనవరి 27(వాయిస్ టుడే): మూసాపేట ప్రాంతంలో నెలకొన్న తీవ్రమైన పారిశుద్ధ్య సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించారు. ఉదయం మూసాపేటకు వచ్చిన ఐఏఎస్ సృజన (అదనపు కమిషనర్)ను కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (బి బ్లాక్) తుము వేణు కలసి, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుంచి మెట్రో స్టేషన్ వరకు, అలాగే మూసాపేట శివాలయం, సాయి బాబా ఆలయానికి దారితీసే వీధిలో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. చెత్తకుప్పలు, దుర్వాసన, రోడ్డుపై నిలిచిపోయిన వాహనాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ఐఏఎస్ సృజన వెంటనే మూసాపేట సర్కిల్ డిసి, శానిటేషన్ డిఇ, మూసాపేట సర్కిల్ ఎఇ తదితర అధికారులతో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం తక్షణమే చెత్త తొలగింపు పరిసరాల శుభ్రత మెరుగుపరచడం వాల్ ఆర్ట్ ఏర్పాటు వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



## స్వర్గీయ పుప్పాల పరమేశ్వర్ రావు జ్ఞాపకార్థంగా శ్రీ శక్తి గణపతి దేవాలయ విగ్రహానికి రూ.1,51,000 విరాళం

కూకట్ పల్లి; జనవరి 27(వాయిస్ టుడే): హైదరాబాద్ పాతబస్తీ లోని ఛత్రి నాక ప్రాంతంలో స్వర్గీయ పుప్పాల పరమేశ్వర్ రావు జ్ఞాపకార్థంగా శ్రీ శక్తి గణపతి దేవాలయం విగ్రహానికి రూ.1,51,000 రూపాయల విరాళాన్ని ఆయన కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ విరాళాన్ని ఛత్రి నాక వాస్తవ్యులైన పుప్పాల ప్రమీల దేవి (సతీమణి) తో పాటు కుటుంబ సభ్యులు జ్యోతి, పుప్పాల అనిల్ కుమార్, పుప్పాల అశ్విన్, పుప్పాల అజయ్ కుమార్, పుప్పాల ఆదర్శ్ కుమార్ కలిసి సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి గణపతి ఆలయం ఫౌండర్ ప్రెసిడెంట్ పసునూరి పురుషోత్తం చారీ, జనరల్ సెక్రటరీ పుప్పాల రఘు, ట్రెజరర్ రాకేష్ షిండే, జాయింట్ సెక్రటరీ మంథపురం శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కుంట అరవింద్, పోలోజు మీడియా కన్వీనర్ సంతోష్ కుమార్, కె. నవీన్, బంటీ పుప్పాల, మీఖిల్ పుప్పాల, ఆదర్శ్ పుప్పాల తదితరులు పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ పుప్పాల పరమేశ్వర్ రావు స్మృతికి అంకితంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగి, స్థానికుల ప్రశంసలు పొందింది.



## కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ దీక్షకు సంఘీభావం తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి27( వాయిస్ టుడే): గత ఎనిమిది రోజులుగా కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని దీక్ష చేస్తున్న ఎమ్మెల్యే గణేష్ సంఘీభావం తెలిపిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ లో నాలుగు లక్షలకి పైగా నివాసం ఉంటున్న ప్రజల మనోభావాల్ని అర్థం చేసుకోని కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుని రద్దు చేయాలని కోరుతూ ప్రజాపాలనతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమాలని కంటోన్మెంట్ ప్రజలకు మరింత చేరువ కావాలంటే కంటోన్మెంట్ బోర్డు రద్దుకి తోడ్పడాలని, గత ప్రభుత్వం లాగా కేంద్ర ప్రభుత్వంతో అభివృద్ధి విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందించాలని దానిలో భాగంగా కంటోన్మెంట్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ బోర్డుని తక్షణమే రద్దు చేయాలని కోరుకున్నారు. గతంలో సిటీకి దూరంగా కంటోన్మెంట్ ఉండేదని కానీ ఇప్పుడు కంటోన్మెంట్ సిటీలో ఒక ముఖ్య భాగంగా ఉందని దీనిని అభివృద్ధి చేయాలంటే కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన బోర్డు రద్దుచేసి జిహెచ్ఎంసి లో విలీనానికి, కంటోన్మెంట్ అభివృద్ధికి తమ వంతు బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, అంజి, సందీప్ పాల్గొన్నారు.



## కూకట్‌పల్లిలో ఘనంగా శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### - ప్రశాంతి నగర్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ నేతలు

కూకట్ పల్లి; జనవరి 27(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రశాంతి నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం భక్తుల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్రోత్సవాలకు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిజాంబాద్ జిల్లా బీజేపీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యంజాల పద్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బి.డి. రామరావు అతిథులకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారి సన్నిధిలో రష్టోత్తర శతకాలశాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం అతిథులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జైహింద్, సదాకర్ రెడ్డి, జగదీష్, రామయ్య, మల్లికార్జున్, రాజు, కిషోర్, రఘు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవాలకు శోభను చేకూర్చారు. ఆలయ ప్రాంగణం అంతటా భక్తుల జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఘనంగా అల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి గజన్మదిన వేడుకలు



హైదరాబాద్.. 27 జనవరి (వాయిస్ టుడే )అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్‌లో మంగళవారం అల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి గజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ , మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు నిరంతరం కృషి చేస్తున్న పిల్లి తిరుపతి గారి సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, రాజకీయంగా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జహేద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, పలు బస్తి మరియు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పిల్లి తిరుపతి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




## బోరబండ రాక్స్ టౌన్ హై స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

జూబ్లీహిల్స్ 27 జనవరి (వాయిస్ టుడే) : బోరబండ డివిజన్ రాక్స్ టౌన్ హై స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థులు 150 పై చీలుకు వంటకాలను చేసుకొని రావడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ పేరెంట్స్ కాలనీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## గీతంలో బిగ్ డేటా అనలిటిక్స్‌పై కార్యశాల



పటాన్ చెరు : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఎంటెక్ విద్యార్థుల కోసం ననిర్వహిస్తున్న రెండు రోజుల 'బిగ్ డేటా అనలిటిక్స్: ఆచరణాత్మక శిక్షణ' మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహిస్తుండగా, నాగపూర్ ప్రభుత్వ కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆచార్యుడు డాక్టర్ కమలాకాంత్ లక్షణ్ బవాంకులే ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు. హడూప్ ఉపయోగించి డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రాథమిక భావనలు, సిస్టమ్ రూపకల్పన, ఆచణాత్మక వ్యాయామాలపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు బిగ్ డేటా ప్రాసెసింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్ డిజైన్ పై సమగ్ర అవగాహన పొందుతారని తెలియజేశారు.

## విద్యార్థి దశ నుంచే క్రీడలతోనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం

### - యువత క్రీడల్లో ముందుండాలి
### టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పిలుపు

కూకట్ పల్లి; జనవరి 27(వాయిస్ టుడే): క్రీడలు యువత శారీరక-మానసిక వికాసానికి పునాదిగా నిలుస్తాయని, విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ పురంలో కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నేటి యువత క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారని ప్రశంసించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సహనశీలతను పెంపొందిస్తాయని తెలిపారు.



సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పేందుకు క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలను సమానంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, వరహాల స్వామి, నవాబ్, వినయ్, హమీద్, నర్సింగ్, అహ్మద్ ఖాన్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.





# అక్రెడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి

## ప్రెస్' స్టిక్కర్ నిబంధన తొలగించండి

## మంత్రిని, స్పెషల్ కమీషనర్‌ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

హైదరాబాద్, జనవరి 27: వాయిస్ టుడే మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవో

సవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.

### 'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలి

అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,

అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు. ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య కోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.

# డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### ఐదు కోట్ల 65 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో 5 కోట్ల 65 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బల్దియా పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. హాజరైన స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఆయా కాలనీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు.

## ఒక లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రాజీనామా



పటాన్, (వాయిస్ టుడే) : ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన అరేళ్ల శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని మంగళవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందచేశారు.



## సమాజ అభివృద్ధికి రసాయనశాస్త్ర పరిశోధనలు దోహదం

### సీఎస్ఆర్ - ఐఐసీటి హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 27: రసాయన శాస్త్రంలో పరిశోధనలు సమాజ అభివృద్ధికి, పరిశ్రమల అవసరాలకు ఎందో దోహదపడతాయని సీఎస్ ఐఆర్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్-ఐఐసీటి) హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్.డి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల ఆడిటోరియంలో రసాయన శాస్త్రం, ఫోరెన్సిక్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'సమాజంలో రసాయన శాస్త్రం పాత్ర- మా పరిశోధనా బృందం నుండి కొన్ని కేస్ స్టడీలు' అనే అంశంపై సదస్సు జరిగింది. డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ తన పరిశోధనా బృందం నుండి ఎంపిక చేసిన కేస్ స్టడీల ద్వారా సమాజంలోని వివిధ సమస్యలకు రసాయన శాస్త్రం ఎలా ఆచరణాత్మక పరిష్కారాలు అందిస్తుందో వివరించారు. ఆరోగ్య సంరక్షణ, స్థిరత్వం, సాంకేతిక అభివృద్ధి రంగాల్లో రసాయన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. బీఎస్సీ, ఎంఎస్సీ రసాయన శాస్త్ర విద్యార్థులు పాల్గొని వాస్తవ పరిశోధన అనుభవాలపై విలువైన అవగాహనను పొందారు. ఈ సదస్సు విద్యార్థుల్లో అనువర్తిత రసాయన శాస్త్రంపై అవగాహనను పెంపొందించడమే కాకుండా, పరిశోధన ఆధారిత వృత్తుల పట్ల ఆసక్తిని కలిగించింది. ఈ సందర్భంగా ఆర్బీవీఆర్ఆర్ మహిళా కళాశాల- సీఎస్ఐఆర్, ఐఐసీటీ హైదరాబాద్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో సంయుక్త పరిశోధనలు, అకడమిక్ సహకారం మరింత విస్తరించనుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుత దేవి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ జి. సుదర్శన్ రెడ్డి, రసాయన శాస్త్రం, ఫోరెన్సిక్ హెద్ది డాక్టర్ వి.జీవనజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ఉల్లంఘన తగదు

## ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ అర్షియా సేథి



పటాన్ చెరు : చట్టాలను మనం గౌరవిస్తే, అవి మనకు చట్టపరమైన రక్షణలను కల్పిస్తాయని, చట్ట ఉల్లంఘన తగదని ఫుల్ బ్రైట్ ఫెలో (రెండుసార్లు), విద్యావేత్త, కేఆర్ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, అన్ మ్యూట్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ అర్షియా సేథి స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు విభాగం ఆధ్వర్యంలో 'మౌనాన్ని వీడడం: నేటి భారతదేశంలో కళలు, చట్టం' అనే అంశంపై ఆమె మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ సేథీ మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) గురించి సమగ్రమైన అవలోకనాన్ని అందించారు. ముఖ్యంగా సాహిత్య, సంగీత రచనలలో కాపీరైట్, భౌగోళిక సూచనలు (జీఐ), సంబంధిత మినహాయింపులపై దృష్టి సారించి, అనేక చారిత్రాత్మక న్యాయ కేసుల ద్వారా తన వాదనలను వినిపించారు. ఐపీఆర్ అనేవి పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళా రంగాలలో మేధో కార్యకలాపాల నుంచి ఉత్పన్నమయ్యే సృజనలను రక్షించే చట్టపరమైన హక్కులని ఆమె వివరించారు. ఉద్యోగ కల్పన, ఆదాయ సృష్టి, ఆర్థిక వృద్ధిలో వాటి కీలక పాత్రను ఆమె విశదీకరించారు. డాక్టర్ సేథీ కాపీరైట్, ట్రేడ్ మార్కులు, సాహిత్య దొంగతనం, పైరసీ వంటి మేధో సంపత్తి హక్కుల ముఖ్య రూపాలను వివరించారు. అలాగే, ప్రింట్, కొత్త మీడియా, కళలు, ప్రసార మాధ్యమాలు, చలనచిత్రాలు, నాటక కళలు, సంగీతం వంటి రంగాలను సృజిస్తూ, 1957 కాపీరైట్ చట్టం, దాని 2012 సవరణల గురించి చెప్పారు. కాపీరైట్ ను 'హక్కుల సమూహం'గా ఆమె అభివర్ణించారు. ప్రచురించిన, ప్రచురించని అసలైన రచనలకు ఇది వర్తిస్తుందని, ఇందులో సానుకూల, ప్రతికూల హక్కులుంటాయని చెప్పారు. కష్టం, సృజనాత్మకత సూత్రాలతో పాటు వాస్తవికత యొక్క పరీక్షలను ఆమె వివరించారు. కళా సంప్రదాయాలలో గురువుల హక్కులను, రచనలు గౌరవం పొందుతున్నప్పటికీ, ఏ వ్యక్తి కూడా ఒక కళారూపంపై గుత్తాధిపత్యాన్ని హక్కును కోరలేరని డాక్టర్ సేథీ స్పష్టీకరించారు. కాపీరైట్ కు మినహాయింపులను వివరిస్తూ, కళాకారుల నైతిక హక్కులు, క్రియేటివ్ కామన్స్, సక్రమ వినియోగం, కాపీరైట్ గడువు తీరిపోవడం వంటి అంశాలను డాక్టర్ సేథీ చర్చించారు. తొలుత, కార్యక్రమ సమన్వయకర్త వైష్ణవి అతిథిని స్వాగతించి, సభికులకు పరిచయం చేశారు. లలిత, ప్రదర్శన కళల విభాగానికి చెందిన డాక్టర్ లలిత సింధూరి, డాక్టర్ ఆదిశేషయ్య అతిథిని జ్ఞాపికతో సత్కరించారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి: కల్వకుంట్ల కవిత

## అధికారం ఉన్నా లేకున్నా సేవ చేయాలన్న తపన ఉండాలి

## నేటి రాజకీయాల్లో యువత సరైన మార్గం ఎంచుకోవాలి



హైదరాబాద్ జనవరి 27(వాయిస్ టుడే): నేటి యువత రాజకీయాల్లోకి రావాలని దృఢ సంకల్పం ఉండాలని,పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయాలన్న తపన ఉండాలని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం యువతలో పెంపొందించుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.చార్మినార్ నియోజకవర్గం హరి బోలి డివిజన్ నుండి రాజేష్ గాయక్వాడ్ కు కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ జాగృతి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తుందని, పదవీకాంక్షతో కాకుండా ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ప్రశ్నించే గొంతుకై యువత ముందు వరుసలో ఉండి పోరాడాలని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ జాగృతి యువతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు . రాకేష్(సోను భాయ్) తోపాటు హర్ష్ అస్థానా,కె. శ్రీకర్,శాహి భూషణ్ రాయి అస్థాసా, నిలే భూషణ్ రాయి అస్థానా, సచిన్ అస్థానా, ఓంకార్ నరేందర్, శ్రీవాస్తవ్ నరసింగ్, రాజు రూప్ సింగ్ , నిధిన్, సంతోష్, నవీన్, శ్రీకాంత్ గౌడ్,కు తెలంగాణ జాగృతి కండువా కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవ తనకు ముఖ్యమని ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారాన్ని కోసం సైనికుల పోరాటం చేస్తున్నారని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు కవితక్క పోరాటానికి బయలుదేరారని తెలిపారు.సేవలు ఎక్కడ ఉన్నా ప్రశ్నించే తత్వం తనదని, కవితక్కతో సేవా కార్యక్రమాలో పాలుపంచుకోవాలని అదృష్టంగా భావిస్తున్నానని,జాగృతి పార్టీలో చేరామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జనరల్ సెక్రటరీ నవీనాచారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, చార్మినార్ నియోజకవర్గంలో ఇంచార్జ్ రాధాకృష్ణ, రాము యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అమిన్ పూర్ లో 28 నుండి సమ్మక్క సారలమ్మ అమ్మ వార్ల జాతర మొదలు

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పఠాన్ చేరు నియోజకవర్గం, అమిన్ పూర్ డివిజన్ లో అమ్మ తపస్వి,, ఆలయ అధ్యక్షుడు నీలం బిక్షపతి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికీ సమ్మక్క సారలమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు, పటాన్ చెరువు నియోజకవర్గం పరిధిలోని అమిన్ పూర్ పట్టణంలో 28.1.26 నుండి మూడు రోజులపాటు మా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ అమ్మ వర్ల జాతరను అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నాము,తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా, తాడ్వాయి మండలంలో ఉన్న మేడారం అనే అటవీ గ్రామంలో జరుగుతుంది సమ్మక్క–సారలమ్మ అమ్మవర్ల జాతరను మామ శుద్ధ పౌర్ణమి రోజున లక్షలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు, మేడారం లో మరియు అమిన్ పూర్ పట్టణం లో జాతరను నిర్వహించడం జరుగుతుంది, అంత దూరం వెళ్లని భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర, హైదరాబాద్ నలుమూలల గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు విచ్చేసి దర్శించుకుని కోరికలను నెరవేర్చుకుంటారు, ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తల నిలాలు సమర్పించుకోవడానికి స్థలం, మహిళలకు టాయిలెట్ మొబైల్స్ ను అందుబాటులో ఉంచుతామని అన్నారు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగ రెడ్డి, వైస్ మున్సిపల్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ గార్ల సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ తపస్వి, ఆలయ అధ్యక్షుడు నీలం బిక్షపతి ముదిరాజ్, మల్లికార్జున్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం చందుర్తి మండలవైస్ చైర్మన్‌గా ఎన్నికైన తిరుపతి



చందుర్తి, జనవరి 27 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల జాతీయ మానవ హక్కుల సంఘం (NHRC) కమిటీ వైస్ చైర్మన్‌గా తిరుపతి గారు ఎన్నికయ్యారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించిన కమిటీ, ఆయనను ఈ కీలక పదవికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా తిరుపతి గారు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడటమే కాకుండా, సామాన్యులకు చట్టపరమైన అవగాహన కల్పించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదాతల మోటార్ల దొంగలపై ఉక్కుపాదం మోపాలి

**బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్**

**బాధిత రైతులను పరామర్శించి, ఎస్సైకి ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు**



రామడుగు,జనవరి 27(వాయిస్ టుడే):అన్నదాతల పాలిట శాపంగా మారిన కరెంటు మోటార్ల దొంగల ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని,చోరీకి గురైన మోటార్లను రికవరీ చేయాలని కోరారు.గణతంత్ర దినోత్సవం రోజు రాత్రి రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకెళ్లిన ఘటనపై కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆయన రైతు నాయకులు మావురం మల్లికార్జున రెడ్డితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు.బాధిత రైతులు ముదిగంటి కళాధర్ రెడ్డి,కేతిరెడ్డి లక్ష్మారెడ్డి,నారెడ్డి మధుకర్ రెడ్డి, మిర్యాల తిరుపతి రెడ్డి,దాసరి యుగంధర్ రెడ్డిలను పరామర్శించి వివరాలు సేకరించారు.అనంతరం రైతులతో కలిసి రామడుగు ఎస్సై కె.రాజుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి సర్కిల్ పరిధిలో కేవలం ఒకే నెలలో 27 మోటార్లు చోరీకి గురికావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. దొంగలను కేవలం "చిల్లర దొంగలు"గా భావించి కఠిన చర్యలకు ఉపక్రమించక పోవడం వల్లే వారి ఆగడాలు పెరుగుతున్నాయని విమర్శించారు.దొంగలతో పాటు, దొంగిలించిన రాగి,అల్యూమినియం కొనుగోలు చేసే స్క్రాప్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని,వారిపై హిస్టరీ షీట్లు తెరవాలని మోటార్ల దొంగతనాలకు వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు.గత ఏడాది పెద్దకుర్మపల్లెలో నిందితులను పట్టుకున్నప్పటికీ, రైతుల మోటార్లను రికవరీ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన గుర్తుచేశారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ మొదలుకొని చొప్పదండి,జగిత్యాల జిల్లాల వ్యాప్తంగా అంతర్ జిల్లా దొంగల ముఠాలు సంచరిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ వెంటనే స్పందించి,ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని, రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.









స్నేహపురి కాలనీ రోడ్ నెంబర్ 3 లో..గల "ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ లో "గత సంవత్సరం 10వ తరగతిలో 558 మార్కులు పొంది స్కూల్ ఫస్ట్ ర్యాంకు సాధించిన "సూర జీవన్ " కు "మువ్వ బుచ్చయ్య చౌదరి మెమోరియల్ గోల్డ్ మెడల్ ఫర్ ఎకాడమిక్ ఎక్సలెన్స్" గోల్డ్ మెడల్‌తో పాటు.. జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనవరి 26 రోజున ఉదయం స్పాన్సర్.. ఎస్. వెంకటస్వామి, డైరెక్టర్ డాక్టర్ జే.సందీప్,ఆ స్కూలు ప్రిన్సిపల్ జే.వెంకటేశ్వరరావు లు అందజేసి శాలువాతో సత్కరిస్తున్న దృశ్యం. దీంతోపాటు జీవన్ తల్లిదండ్రులు సుర శేఖర్.. కల్పనను కూడా అభినందిస్తున్న దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకుల్లో 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి





కరీంనగర్,జనవరి 27(వాయిస్ టుడే): దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకుల్లో 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్?తో కరీంనగర్?లో అన్ని బ్యాంకుల యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న 6 రోజుల బ్యాంకింగ్ విధానం వల్ల బ్యాంకు ఉద్యోగులపై పనిభారం అధికమై, శారీరక–మానసిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు.దీని వల్ల ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రజలకు అందించే సేవల నాణ్యతపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని వారు స్పష్టం చేశారు. వక్తలు ఇంకా మాట్లాడుతూ,5 రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయడం వల్ల ఉద్యోగుల్లో పని సామర్థ్యం పెరిగి, ప్రజలకు మరింత సమర్థవంతమైన, వేగవంతమైన మరియు పారదర్శకమైన సేవలు అందించగలమని తెలిపారు. దేశంలోని అనేక ప్రభుత్వ విభాగాలు, ఐటీ సంస్థలు మరియు ఆర్థిక సంస్థలు ఇప్పటికే 5 రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్నాయని,అదే విధానాన్ని బ్యాంకింగ్ రంగంలో కూడా ప్రవేశపెట్టడం కాలానుగుణ అవసరమని అన్నారు.డిజిటల్ బ్యాంకింగ్ విస్తరణ,ఆన్?లైన్ సేవలు,ఏటీఎంలు,మొబైల్ బ్యాంకింగ్ వంటి సదుపాయాలు పెరిగిన నేపథ్యంలో,వారంలో ఐదు పని దినాలు ప్రజల అవసరాలకు పూర్తిగా సరిపోతాయని వారు పేర్కొన్నారు.5 రోజుల బ్యాంకింగ్ అమలుతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగదని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా సేవలు మరింత సక్రమంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం కరీంనగర్ బస్టాండ్ నుంచి గీతా భవన్ సర్కిల్ వరకు బ్యాంకు ఉద్యోగులు నినాదాలు చేస్తూ ర్యాలీగా కదిలారు.ఈ ర్యాలీలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్ఆర్?బీలు,సహకార బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని 5 రోజుల బ్యాంకింగ్ డిమాండ్?కు మద్దతు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్?ను పరిగణలోకి తీసుకుని, దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకుల్లో 5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ఉద్యోగులు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ పరిధిలోని శాఖల మేనేజర్లు, యూనియన్ నాయకులు వేణుమాధవ్, రమేష్, ప్రవీణ్ రెడ్డి, మెరుగు ప్రవీణ్, శేఖర్, కిరణ్ ప్రశాంత్, తిరుపతి,జలంధర్ రెడ్డి,కళ్యాణ్, శ్రీనివాస్,అశోక్,చక్రధర్ పాల్గొన్నారు.



## వినియోగంలోకి మరిన్ని మున్సిపల్ వాహనాలు

కరీంనగర్ జనవరి 27 (వాయిస్ టుడే):రానున్న వేసవి సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను, చెత్త సేకరణకు అవసరాలకు తగిన విధంగా మరికొన్ని వాహనాలను మున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తెచ్చింది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోర్టు చౌరస్తా వద్ద గల వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 35 ట్రాక్టర్లు,25 ట్రాలీలు,10 స్వచ్ఛ ఆటోలు, 10 వాటర్ ట్యాంకర్లను వినియోగంలోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ రాజ్ కుమార్,ఈఈ సంజయ్ కుమార్,డీఈ లచ్చిరెడ్డి,ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్,ఎంహెచ్ఓ సుమన్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



సిరిసిల్ల; జనవరి 27 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో వచ్చే నెల ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించ నున్న ఇంటర్మీడి యట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించ రాదని ఆదేశించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించా రు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్పం సమావేశం

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి**

**ఈనుగుల పెద్ది సుదర్శన్ రెడ్డి; బిజెపి**



వాయిస్ టుడే; వేములవాడ;జనవరి 27: కేంద్ర రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం వేములవాడ పట్టణ కేంద్రం లో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యం లో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మాజీ మంత్రి ఇనుగుల పెద్ది సుదర్శన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి, వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు హాజరయ్యారు.ఈ సందర్భం గా వారు గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ లకు చిల్లి గవ్వ ఇవ్వలేదనేది స్పష్టం గా తెలుస్తోంది. మున్సిపాలిటీల్లో, అంతో ఇంతో అభివృద్ధి పనులు జరిగాయంటే అవి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అనేది ప్రజలకు తెలిసిన సత్యం.

అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే నయాపైసా రాదనేది ఎంత సత్యమో, బీఆర్ఎస్ కు ఓటు వేస్తే అది వృధా అనేది కూడా అంతే సత్యం.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తేనే కేంద్రం నుండి నిధులు వస్తాయనే విషయాన్ని ప్రజలు గమనించాలి. తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో,బిజెపికి పట్టం కట్టాలని కోరుకుంటున్నారు. అని అన్నారు.అదేవిధంగా వేములవాడ పట్టణ అభివృద్ధికి పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ భవిష్యత్తును నిర్దేశించే కీలక ఎన్నికలని, ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయి లో కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని, పార్టీ శ్రేణులు అంతా ఐక్యంగా, సమన్వయంతో పనిచేస్తే మున్సిపల్ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్ బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ లింగంపల్లి శంకర్,బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణ స్వామి, వేములవాడ మున్సిపాలిటీ ఇంచార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉప అధ్యక్షులు బండ మల్లేశం,జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంటి మహేష్, ,సీనియర్ నాయకులు మల్లికార్జున్,అన్ని మండలాల అధ్యక్షులు, కౌన్సిల్ మెంబర్లు,పట్టణ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్,జనవరి27(వాయిస్ టుడే): నగరంలోని తొమ్మిదవ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే గంగులకు స్థానిక డివిజన్ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ కాంగ్రెస్,బీజేపీ పార్టీ ప్రభుత్వాల పాలనలో తెలంగాణ రాష్ట్రం నలభై,యాభై ఏళ్లు దరిద్రాన్ని అనుభవించిందన్నారు.ఈ రెండేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి రెండు రూపాయల కూడా తీసుక రాలేదని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన నిధులతో అభివృద్ధి చేస్తూ తామే ఆ నిధులు తీసుకువచ్చినట్టు గొప్పలు చెప్పుకుంటూ ఫోటోలు దిగుతున్నారని ఎద్దేవా చేశారు.10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏంటో,రెండేళ్ల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన విధ్వంసం ఏంటో విజ్ఞులైన ప్రజలు గమనించాలనీ కోరారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్లు దరిద్రానికి స్వాగతం పలికనట్టు అవుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మారుమూల ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమన్నారు. మన పిల్లలు ఉన్నతంగా ఉండాలన్న నగరం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నా బిఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని ప్రజలను కోరారు. అబద్ధాల హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని విమర్శించారు.

కల్యాణ లక్ష్మి పథకం పైన తులం బంగారం,వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్,ఆడబిడ్డలకు స్కూటీ తో పాటు 2500 రూపాయల భృతి ఇలా ఎన్నో దొంగ హామీలను ఇచ్చి ప్రజలకు ఆశ కల్పించి,గద్దెనెక్కి ప్రజలకు చేసిన హామీలను మరిచిపోయి నిరంకుశ పాలన కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు.ఈ రెండేళ్ల కాలంలో చేయని అభివృద్ధి మూడేళ్లలో ఏం చేస్తారని ప్రశ్నించారు .బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ ను అన్ని విధాల అభివృద్ధి చేశామని,మళ్లీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కడితే నగరాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్,స్థానిక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జంగిలి లత – ఐలెందేర్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు మర్రి భావన– సతీష్,దిండిగాల మహేష్, గందె మాధవి– మహేష్,నలువాల రవీందర్,మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్,మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్,మీడిదొడ్డి నవీన్,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటుతాం

తొర్రూరు, జనవరి 27 వాయిస్ టుడే : తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించి సత్తా చాటుతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పట్ల సవతి తల్లి ప్రేమ ను చూపెట్టాయని ఈరెండు పార్టీలకు ఓటు అడిగే కనీస, నైతిక హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అధికార పార్టీ మంత్రులను తీసుకొచ్చి ఆగమేఘాల మీద రెడీమేడ్ శిలాఫలకాలను, శంకుస్థాపనలు చేయించింది అని,ఇది కేవలం మున్సిపాలిటీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఆరాటం తప్ప చిత్తశుద్ధి లేదని, నిజంగా తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తే మంచిదని,గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై బీజేపీ ఛార్జ్‌షీటును ఈరోజు విడుదల చేయడం జరిగింది.తొర్రూరులో మినీ ట్యాంక్ బండ్,సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్,సబ్ ట్రెజరీ ఆఫీసు,ఫైర్ స్టేషన్,మినీ స్టేడియం,సెంట్రల్ లైటింగ్ పొడిగింపు, అన్ని వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ వంటి వాటిపై ఎమ్మెల్యే గారి చేతగానితనాన్ని ప్రజల్లో ఎండగడుతామని, ఈఎన్నికల్లో తొర్రూరు పట్టణంలోని 16వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తామని,ఏ పార్టీ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని రాష్ట్ర పార్టీ సూచనల మేరకు నడుచుకుంటామని తెలిపారు.ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి,కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్,మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్,జిల్లా నాయకులు సిహెచ్.విజయ్ కుమార్,జలగం రవి,గంధం రాజు,గట్ల భరత్, నూకల నవీన్,శీలం శ్రీనాథ్,తూర్పాటి సాయి ముకేష్,నర్కుటీ ఛలపతి రాజ్,కాసోజు శ్రీనివాస్ చారి, తూర్పాటి మెండీస్,ధరావత్ తేజస్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల జోలికి రావద్దు..

### ఇందిరమ్మ రాజ్యం అని పేదల ఇళ్లు కూల్చుతున్నారు
### చెరబండ రాజు నగర్ వాసుల తరపున న్యాయ పోరాటం చేస్తాం
### చెరబండ రాజు నగర్ సందర్శించిన మాజీ ఛీఫ్ దాస్యం



హనుమకొండ, వాయిస్ టుడే: బడుగుల గుడిసెలు కూల్చొద్దు..చిరు వ్యాపారుల పొట్టకొట్టొద్దు..పేదల జోలికి రావద్దని ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్,హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. వరంగల్ భద్రకాళి గుడి వద్ద ఉన్న చెరబండ రాజు నగర్ వాసుల విజ్ఞప్తి మేరకు వారి గుడిసెలను మంగళవారం వినయ్ భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇళ్లు కూల్చుతున్నారని,చెరబండ రాజు నగర్ వాసుల ఇల్లు కూల్చొద్దని.. ఇందిరమ్మ రాజ్యం అని పేదల ఇళ్లు కూల్చుతున్నారని,ఇది న్యాయమా అని ప్రశ్నించారు. మా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద గుడిసెల వాసులకు పట్టాలు ఇచ్చాం,ఇక్కడి పేదలకు నీటిని,కరెంట్ వసతిని కల్పించడం జరిగిందన్నారు. 30 ఏళ్లుగా ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న పేదలను ఉన్నఫలంగా ఖాళీ చేయమని అనడం,కూల్చివేస్తామనడం అన్యాయం అన్నారు. గుడిసెవాసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నల్ల నీళ్లు ఆపి వారిని ఇబ్బందుల గురిచేస్తుందని, చెరబండ రాజు నగర్ వాసుల తరపున న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఇక్కడి ప్రజలకు వెంటనే నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తిచేశారు. అధికార పార్టీ నేతల మాటలు విని పేదలను రోడ్డున పడేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం పేదల ప్రభుత్వమని అనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపారుల పేదల జీవితాలను ఆగం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. కాగా బాధితులు స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఖాళీ చేయబోమని తెలిపారు. తరతరాలుగా ఇక్కడే జీవనం కొనసాగిస్తున్నామని.. నిలిపివేసిన నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే,మేయర్ మాకు సహకరించాల్సింది పోయి మా ఇళ్లను గుడిసెలను కూలుస్తామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల; జనవరి 27 : రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా అధికారులు అందరూ ముందుకు వెళ్లాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ జిల్లా సమీకృత కార్యాలయం నుంచి మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోర్డింగులు, చిత్ర పటాలు, శిలాఫలకాలు మూసివేయాలని సూచించారు. బస్ స్టాండ్, ఇతర ప్రభుత్వ ఆస్తుల వద్ద ఏమీ ఉండవద్దని, మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్లు, జిపిఓలు లతో వెంటనే ఈ ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు.

ఆయా మున్సిపాలిటీలోని నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, దానిలోని సిబ్బందికి నామినేషన్ పై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.నామినేషన్ కేంద్రాల్లో ఫ్లెక్సీలు, సీసీ కెమెరాలు, గడియారం ఉండాలని బుధవారం ఉదయం నామినేషన్ సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని ఆదేశిం చారు.నామినేషన్లు దాఖలు చేసి అభ్యర్థులు కచ్చితంగా నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్ ఇతర పత్రాలు సమర్పించాలని సూచించారు. నామి నేషన్ కేంద్రాల కు 100 మీటర్ల వరకు అభ్యర్థులకు సంబంధించిన రెండు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికీ అనుమతి ఉంటుందని వెల్లడించారు. నిబంధనలకు అనుగుణంగా రిటర్నింగ్ ఆఫీసర్లు ముందుకు వెళ్లాలని సూచించారు నామినేషన్లకు సంబంధించి ప్రతి రోజు రాష్ట్ర ఎన్నికల సంఘం సంఘానికి ఆన్లైన్లో పంపించాలని, ప్రతి నామినేషన్ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ,వేములవాడ అడవులు వెంకటేశ్వర్లు, రాధాబాయి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి బోనాలు మొక్కులు అర్పించిన భక్తులు

వేములవాడ; జనవరి 27 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ అమ్మ వారి ఆలయం లో మంగళవారం భక్తులు బోనాలు, మొక్కులు సమర్పించారు.సోమవారం రోజున లక్షకు పైగా భక్తులు రాజన్న భీమన్న స్వామివారిని దర్శించుకోగా మంగళ వారం నాడు అదే భక్తులు శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు, మొక్కులు చెల్లించి అమ్మ వారి ఆశీస్సులు పొందారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు వివిధ సౌకర్యాలను ఆలయ అధికారులు సమర్థవంతంగా ఏర్పాటు చేశారు. దర్శనాలు సజావుగా కొనసాగుతున్నాయని ఆలయ అధికారులు తెలిపారు.



## భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ;జనవరి 27 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వరాలయం లో స్వామి వారిని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం లో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తో కలిసి పనులను పరిశీలించారు.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా నాయకులు, వేములవాడ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 12 సార్వత్రికసమ్మెకు సహకరించాలి

తొర్రూరు, జనవరి 27 వాయిస్ టుడే : కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెకు సహకరించాలని టియుసిఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తొర్రూర్ మున్సిపల్ ఆఫీస్ మేనేజర్ కట్టస్వామికి యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక లేబర్ కోడ్స్ పేరుతో 45 కోట్ల మంది కార్మికులను హక్కులను రద్దు చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె జరపాలని నిర్ణయించాయని ఆయన తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కు వేతనాలు పెంచమని అడిగే హక్కు సమ్మె చేసే హక్కును నూతన నాలుగు లేబర్ కోడ్స్ దేశ కార్మిక వర్గ హక్కులపై దాడి లాంటిదని అన్నారు. మోడీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు మార్గాన్ని సుగమం చేస్తూ చెమటలు చిందించే కార్మిక వర్గ శ్రమశక్తిని చట్టబద్ధంగా దోచుకోవటానికి ఈ లేబర్ కోడ్స్ ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ భౌల జాతి కంపెనీలకు అప్పజెప్పటానికి విత్తన విద్యుత్ బిల్లు జిరాంజి చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తొర్రూర్ ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం పుల్లయ్య, ఎండి షరీఫ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న, జిల్లా అధ్యక్షులు వేర్పుల మహేందర్, యూనియన్ తొర్రూర్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి, మహేష్ , వెంకన్న, మురళి , యాకయ్య ,బిక్షం ,నరసమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా చాంబర్ ఆఫ్ కామర్స్, ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్, రైస్ మిల్ యజమానులకు, ఐరన్ అండ్ సిమెంట్ షాప్ ఓనర్స్ కు ఆయా యూనియన్ బాధ్యులు టియుసిఐ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందచేసారు.

## కమ్యూనిటీ హెల్త్ అధికారిగా బొడ్డు ప్రసాద్



హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా గీసుగొండ మండల కమ్యూనిటీ హెల్త్ అధికారిగా బొడ్డు ప్రసాద్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గా,ఎస్సి ఎస్టీ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉండి డిపార్ట్?మెంట్ లో అన్ని క్యాడర్ ల సమస్యలను సమన్వయపరుస్తూ అధికారులకు,ఉద్యోగులకు వారిదిగా ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. హెల్త్ ఆఫీసర్ల క్షేమ సౌకర్యాలను మెరుగుపరుచుతూ అనేక కార్యక్రమాలు,సామాజిక ఉద్యమాలు చేపడుతూ గీసుకొండ మండలం హెల్త్ అధికారిగా మరింత సేవ చేసేందుకు ప్రజలకు ఎల్లప్పుడూ శ్రద్ధ వహించి ముందుకు ఉంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అధికారులు బి.నెహ్రూ చంద్, వేణుగోపాల్, హనమనాయక్, సాంబయ్య,రమేష్,శ్రీనివాస్,కమలాకర్,ప్రకాష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ బరిలో బత్తుల స్వరూప రవీందర్

**19వార్డ్ లో పోటీలో ఉంటున్నట్టుగా ప్రకటన..**

**19 వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన...**



హుస్నాబాద్ ప్రతినిధి జనవరి 28: రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది దీంతో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతుంది మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది అయితే ఈసారి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ లో బత్తుల స్వరూప రవీందర్ బరిలోదిగేందుకు సిద్ధమవుతున్నారు మున్సిపల్ రాజకీయాల్లో బత్తుల స్వరూప రవీందర్ తనదైన శైలిలో ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో బత్తుల స్వరూప రవీందర్ కు మంచి పేరు ఆదరణ ఉంది వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది ఎస్సీసామాజిక వర్గానికి చెందిన బత్తుల స్వరూప రవీందర్ అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బత్తుల స్వరూప రవీందర్ను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను సదా కోరుతున్నారు.



## బాధితులకు అండగా నిలిచిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**పవన్ కళ్యాణ్ కలిసేందుకు ఎయిర్ పోర్ట్ వచ్చిన కొందరు మహిళలు, అడ్డుకున్న పోలీసులు**

**వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్**

కృష్ణా జిల్లా-గన్నవరం: రాజధాని నుంచి గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ చూసేందుకు వచ్చిన మహిళలను ఎయిర్పోర్ట్ లో పోలీసులు అడ్డుకున్నారు. మహిళలను పోలీసులు అడ్డుకున్న దృశ్యాన్ని గమనించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గమనించి వెంటనే వారి వద్దకు తన సతీమణితో కలిసి పవన్ కళ్యాణ్ మహిళల వద్దకు నడుచుకుంటూ వచ్చారు.

మహిళలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు సెల్ఫీలు దిగారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వద్ద కాకినాడకు చెందిన ప్రేమ కుమారి అనే మహిళ కన్నీరు పెట్టుకుని తన భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని డిప్యూటీ సీఎం కు చెప్పి ప్రేమ కుమారి ఆవేదన వ్యక్తంచేశారు. ప్రేమ కుమారీ ఫిర్యాదును తీసుకోమని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీచేశారు.దీంతో బాధిత మహిళ హర్షం వ్యక్తం చేశారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

కృష్ణా జిల్లా-గన్నవరం: విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 11కేవీ చిక్కవరం ఫీడర్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా (28-01-26) బుధవారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు గారు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు చిక్కవరం, కంద్రిక, కొత్తగూడెం, బీబీ గూడెం.... (వ్యవసాయ కరెంటు ఉండని ప్రాంతాలు పురుషోత్తపట్నం, గోపవరపు గూడెం కట్టుబడిపాలెం, ముదిరాజుపాలెం, కొండపావులూరు, గొల్లనపల్లి) గ్రామాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు (వ్యవసాయ కరెంటు ఉదయం 5 గంటల నుంచి 08::00 వరకు మరియు 12:00 నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు ఉంటుంది గమనించగలరు.



## బీసీ గురుకుల విద్యార్థులకు ప్రథమ బహుమతి

నాగార్జునసాగర్ జనవరి 27 వాయిస్ టుడే ప్రతినిధి: బీసీ గురుకుల విద్యార్థులకు ప్రథమ బహుమతి ఎం జె పి బీసీ గురుకుల ఎన్సిసి విద్యార్థులకు పరేడ్లో ప్రథమ బహుమతి సాధించినట్లు సాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా హైదరాబాదులోని గోల్కొండ వద్ద నిర్వహించిన రిపబ్లిక్ పరేడ్లో ఎం జె పి గురుకుల విద్యాలయ సంస్థ ఎన్సిసి విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది ఇందులో సాగర్ బీసీ గురుకుల పాఠశాల ఎన్సిసి విద్యార్థులు 10 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు బహుమతి సాధించిన విద్యార్థులను సంస్థ కార్యదర్శి సైదులు ఆర్సిఓ నల్లగొండ స్వప్న ఇతర అధికారులు అభినందించినట్టు ఆయన తెలిపారు.

# పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నాం..

**ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది**

**35 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి చేసుకుందాం**

**పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయింపుకు హామీ**

**గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు ఇస్తానని వెల్లడి**



హనుమకొండ, వాయిస్ టుడే: గడిచిన పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు కేవలం రెండేళ్లలో పూర్తి చేస్తున్నామని.. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం 31 వ డివిజన్ పరిధిలోని హంటర్ రోడ్డు నంది హిల్స్ కాలనీలో సూమరు 35లక్షల రూపాయలతో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు అధ్యక్షతన అంతర్గత రోడ్ల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ మేరకు స్థానిక డివిజన్ నాయకులు,కాలని వాసులతో కలసి కొబ్బరికాయ కొట్టారు. స్థానికంగా పర్యటిస్తూ రోడ్డు డ్రైనేజీ పరిస్థితులను పరిశీలించారు. ప్రధాన రోడ్డు వెంట ఉన్న మురుగు కాల్వలు వెంటనే శుభ్రం చేయాలని సంబధిత అధికారులకు ఆదేశించారు. శంకుస్థాపన చేసిన రోడ్లను తరగతిన పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి నా వంతుగా అన్ని చేస్తానని ప్రజలు రానున్న గ్రేటర్ ఎన్నికల్లో పనిచేసే వారెవరో.. మాటలతో కాలయాపన చేసినవారెవరో గమనించాలని కాంగ్రెస్ పార్టీ నుంచి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

అనంతరం శాయంపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రకాష్ రెడ్డి,తిరుమల ఆధ్వర్యంలో ఉచితంగా టిఫిన్ బాక్సులు,కంప్యూటర్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠాలకు అందజేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్ నిర్మాణ పనులను చూసిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి అంచనా వ్యయం తీసుకు రావాలని కోరారు.పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శాయంపేటలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మోహన్ రావు,డివిజన్ అధ్యక్షులు సురేందర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి,రాజ్ కుమార్,సత్తు రమేష్,నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో 'ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్' సేవా కార్యక్రమం

**నిరుపేదలకు నెలనెలా అన్నదానం**

ఖమ్మం జిల్లా జనవరి 27 వాయిస్ టుడే: నిరుపేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా 'ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్' మంగళగూడెం ఆధ్వర్యంలో ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఖమ్మం పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 60 మంది నిరుపేదలకు ఒక్క పూట భోజనం అందజేశారు.ఈ ట్రస్ట్ ప్రతి నెల నిరంతరంగా ఈ విధమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,ఆర్థికంగా బలహీన వర్గాలకు సహాయంగా నిలుస్తోంది. ఆకలితో బాధపడుతున్న వారిని ఆదుకోవడమే తమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి దున్న వినీత్ రాజ్, విజయశ్రీ దంపతులు సహకారం అందించారు. వారి సహకారంతో ఆహార పొట్లాలను సిద్ధం చేసి అవసరమైన వారికి పంపిణీ చేశారు.ఆహార పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎస్. వీరబాబు, ఆనంద్ పాల్, ట్రెజరర్ మాధవి, పున్న రామారావు, తోకల వెంకన్న, రుద్ర నాగేశ్వరరావు, తోకల రమేష్?తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 27: రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు,అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు,ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లో 24 వార్డ్ లకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి,, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎన్నికల నోడల్ అధికారులు బాబురావు, త్రినాథ్ బాబు, రమేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ప్రజ్ఞ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



కృష్ణా జిల్లా-గన్నవరం-వాయిస్ టుడే: కృష్ణాజిల్లా గన్నవరం లో శ్రీ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి శివ ప్రసాద్, శ్రీ భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సిహెచ్ వెంకటరమణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు సీనియర్ జర్నలిస్ట్ అవ్వారు గోవిందరాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి శివప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులను చూస్తే ఆనందం అందుకే ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. నాణ్యమైన విద్య, విద్యార్థినీ విద్యార్థుల పట్ల జాగ్రత్త చూపడం, తల్లిదండ్రులకు నమ్మకాన్ని చూపుతున్నారు అందుకే ఇంత అభివృద్ధి కి కారణమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నో బ్యాగ్ డే ఈ పాఠశాలలో కూడా అమలు చేయడం నాకు నచ్చిన విషయం. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ తత్వంలో ఉన్న పాఠశాలలో విద్యార్థులను చదువుపై మొగ్గ చూపాలని కేవలం చదువుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. కానీ ఈ పాఠశాలలో చదువుతోపాటు ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణ ఉందని ఈ కారణం చేత మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ... పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి పాఠశాలలో కల్చరల్ కార్యక్రమాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రధానంగా డ్రిల్లు, డ్రాయింగ్, క్రాఫ్ట్, ఈ మూడు ఉన్న పాఠశాలలో గతంలో ప్రభుత్వం గుర్తింపు ఉండేదని, వీటిని టెక్నికల్ సబ్జెక్టుగా పేర్కొనే వారిని తెలిపారు. కానీ ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని అన్నారు. విద్యార్థులకు దేశభక్తి కలిగించడానికి స్కౌట్స్ , గైడ్స్ ఉండాలని తెలిపారు. వీటివల్ల విద్యార్థులకు దేశభక్తి మరింత పెరుగుతుందని వివరించారు.

ఈ సందర్భంగా సిహెచ్ వెంకటరమణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని రథసప్తమి రోజు జరుపుకోవడం గొప్ప విషయం అని తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు భక్తిని కూడా నింపుతున్నారని అనడానికి ఇది ఒక నిదర్శనం అన తెలిపారు. దేశమే ముందు తర్వాతే ఏదైనా అనే విధంగా ఈ స్కూలులో విద్యార్థులకు బోధించే విధానం ఎంతో అద్భుతం అన్నారు. ఉపాధ్యాయులందరూ క్వాలిఫైడ్ టీచర్లని పేర్కొన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు ఇచ్చే టీచింగ్ క్వాలిటీగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు కూడా అంతే క్వాలిటీగా ఉంటారని మంచి విద్యను అవలంబించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సూరి పవన్, కుమార్ ప్రిన్సిపల్ శైలజ రాజరాజేశ్వరి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమలులోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష. హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వాయిస్ టుడే ప్రతినిధి : ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీడీఎంఏ సెక్రటరీ శ్రీదేవి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్, ఎన్నికల అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, అన్సర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

## రాయికల్ మండల క్లబ్ కార్యదర్శిగా వాసరి రవి ఏకగ్రీవ ఎన్నిక



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాయికల్ పట్టణం లోని మండల క్లబ్ కల్యాణ మండపం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి క్లబ్ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శి గా చెరుకు మహేశ్వర శర్మ,కోశాధికారిగా చౌడారపు లక్ష్మీనారాయణ, క్రీడా కార్యదర్శి గా బత్తిని భూమయ్య,సాంస్కృతిక కార్యదర్శి గా కొత్తపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని భూమాగౌడ్, సింగని రమేష్,నీరటి శ్రీనివాస్, బాపురపు నర్సయ్య,కొత్తపల్లి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇట్టి ఎన్నికల్లో కమిటీ కన్వీనర్, క్లబ్ ఫౌండర్ మోర హన్మాండ్లు, మాజీ కార్యదర్శి రుక్కుక్లబ్ సీనియర్ నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, గోపి రాజారెడ్డి,ఎద్దండి భూమారెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల సదాశివా రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ,సాయిరెడ్డి, లింగారెడ్డి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



రాయికల్: (వాయిస్ టుడే): ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షునిగా చెలిమెల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దుగ్యాల రమాపతిరావు, కోశాధికారిగా గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షాకీర్, సామల్ల మహేష్, సంయుక్త కార్యదర్శిగా పడాల రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బెక్కం సుధాకర్, గౌరవ అధ్యక్షునిగా మాలావత్ వెంకటేష్ మరియు కార్యవర్గ సభ్యులుగా మామిడి రాజు, బొమ్మ కంటి అనిల్, తిరుమల శంకర్ గంగుల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు చింత కుంట సాయి కుమార్, యాచమనేని కిరణ్ బాబు, సయ్యద్ రసూల్ పాత్రికేయులు పాలేపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ పంపిణీ

### తుమ్మనపల్లి సర్పంచ్ షేక్ నాజియా సోహెల్

ఝరాసంగం, జనవరి 27 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రంలోని తుమ్మనపల్లి గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఝరాసంగం ఇండియన్ గ్యాస్ ఆఫీస్ నుండి పంపిణీ చేసిన కనెక్షన్లను తుమ్మనపల్లి సర్పంచ్ షేక్ నజియా అంజుమ్ సోహెల్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నజియా సోహెల్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలైన ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన (గ్రీవీఫ్) ప్రయోజనాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా గ్రామ పంచాయతీ తరఫున అన్ని విధాలా కృషి చేస్తున్నామని తెలిపారు.

## వేములవాడలో నామినేషన్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వేములవాడ పట్టణంలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు టౌన్ ఇన్?స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్?లో పత్రికా ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రం ఉన్నందున దాని చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ (పాత 144 సెక్షన్) అమలులో ఉంటుందని, ప్రజలు గుమిగూడకూడదని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు ప్రతిపాదకులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కేంద్రం పరిసరాల్లో నినాదాలు చేయడం, లౌడ్ స్పీకర్లు వాడటం, బ్యానర్లు కట్టడం వంటివి నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించాలన్నా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని సీఐ పేర్కొన్నారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ లేదా ఓటర్ ఐడీ వంటి గుర్తింపు పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. నామినేషన్ల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టామని, చెక్కపల్లి చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు 'వన్ వే' (ఏకముఖ మార్గం) ఉంటుందని తెలిపారు. వాహనదారులు, దుకాణదారులు పోలీసులకు సహకరించాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మద్యం పంపిణీ, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## పోపా సభ్యులకు సన్మానం

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని మార్కండేయ పంక్షన్ హాల్ లో మంగళవారం పోపా సభ్యులైన దాసరి ఉమాదేవి ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా జిల్లా కలెక్టర్ తో అవార్డు...కడకుంట్ల అభయరాజ్ దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ లో సైన్స్ టీచర్ విభాగంలో ద్వితీయ బహుమతి... డాక్టర్ కస్తూరి రేవతి ఉత్తమ వైద్యురాలిగా జిల్లా విద్యాధికారి అవార్డ్ తీసుకున్న సందర్భంగా రాయికల్ పోపా ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి రామస్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు గంగాధర్, కోశాధికారి కృష్ణహరి, మహిళా ఉపాధ్యక్షురాలు మాచర్ల స్వప్న, సభ్యులు సురేందర్, రాము, రాజ్ కిరణ్, రాజేశం, భూమేశ్వర్, సత్యనారాయణ, గుట్ట సత్యనారాయణ, నరహరి, నరేష్, సతీష్, బిమయ్య, మధుసుధన్, మధుశ్రీ, లక్ష్మీ, వాణి, సుజాత పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పి4 అవార్డు అందుకున్న పాలడుగు నాని

కృష్ణా జిల్లా-గన్నవరం: టిడిపి సీనియర్ నాయకులు, గన్నవరం సర్పంచ్ పాలడుగు నాని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ చేతుల మీదుగా పి4 అవార్డు అందుకున్నారు. తమ పనితీరును, చేస్తున్న ప్రజా సేవను,సమస్యలపై పోరాటంను గుర్తించి అవార్డును అందజేసిన ఉన్నతాధికారులకు పాలడుగు నాని కృతజ్ఞతలు తెలిపారు.

## విధి వక్రీకరించడంతో చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

### అనాధలుగా మారిన చిన్నారులు ప్రభుత్వ ఆదుకోవాలని గ్రామ ప్రజల విజ్ఞప్తి



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 27 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్ లావాణ్య లకు పది సంవత్సరాల క్రితం వివాహా జరిగింది. ఆ దంపతులకు ఇద్దరు కూతుళ్లు జన్మించారు. ఇద్దరు అమ్మాయిలలో పెద్ద అమ్మాయి 8సంవత్సరాలు చిన్న అమ్మాయి 7సంవత్సరాలు కుమార్తెలు వున్నారు.వున్న కొద్దిపాటి భూమిలో కూలీ పనులు చేసుకుంటూ పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు.విధి వక్రీకరించి ఐదు సంవత్సరాలక్రితం భాస్కర్ ట్రాక్టర్ బోర్లపడటంతో చనిపోయాడు.ఆనాటి నుండి భార్య అయిన లావణ్య ఇద్దరు కూతుళ్ళను కూలి పనులు చేసుకుంటూ సాధింది. విధివక్రీకరించి శనివారం రోజున సాయంత్రం ఒక్కసారిగా లావణ్యకు గుండెపోటు రావడముతో చనిపోయింది దింతో వారి ఇద్దరు కూతుళ్లు అనాదలయ్యారు.తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు కూతుర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది ప్రస్తుతం ఇద్దరు పిల్లలు భాస్కర్ తల్లిదండ్రుల దగ్గర ఉంటున్నారు. కేశపూర్ గ్రామంలో తల్లిదండ్రులు చనిపోవడంతొ పిల్లలు నిస్సహాయ స్థితిని చూసి గ్రామస్తులు వారి బంధువులు చలించిపోతున్నారు.ప్రభుత్వం స్పందించి పిల్లల్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఆత్కూరు ఎస్సై లక్ష్మీ నరసింహ మూర్తికి అత్యుత్తమ పురస్కారం అవార్డు



కృష్ణా జిల్లా-గన్నవరం: ఉంగుటూరు మండలం ఆత్కూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ లక్ష్మీ నరసింహ మూర్తి విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినశీదుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు.ఎస్సై లక్ష్మీ నరసింహ మూర్తి తనదైన శైలిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించటం తో ఉన్నతాధికారులు గుర్తించి ఆయనకు అవార్డును అందజేశారని పలువురు ప్రశంసించారు.తన ప్రతిభను గుర్తించి అవార్డును అందజేసిన ఉన్నతాధికారులకు లక్ష్మీ నరసింహ మూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం భజన మండలి అనుమతికి వినతిపత్రం

ఝరాసంగం, జనవరి 27 (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భజన మండలి ప్రత్యేక కార్యక్రమాల కోసం అనుమతి కోరుతూ ఒక వినతిపత్రాన్ని ఝరాసంగం దేవస్థానము ఈఓ శివ రుద్రప్ప . అందజేశారు. తుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన మల్లిపటిల్ సిద్ధా రెడ్డి ఈ వినతిపత్రం ద్వారా తమ గ్రామంలోని "శివ శరన్నే హేమరెడ్డి మల్లమ్మ" బృందం శైవతత్వాన్ని ప్రతిబింబించే ఆధ్యాత్మిక--సాంప్రదాయ కళాప్రదర్శన నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణంలో సమయాన్ని కేటాయించాలని కోరారు.

భక్తులకు శైవభక్తి, సాంప్రదాయ కళలను చేరవేయాలనే ఉద్దేశంతో ఈ ప్రదర్శనను మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించాలనుకుంటున్నట్లు తెలిపింది భజన మండలి. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆలయ అధికారులు త్వరలో నిర్ణయం తెలియజేస్తామని వెల్లడించారు.